క్లుప్తంగా

వేసవిలో నీరు అధికంగా తాగాలి



మాట్లాడుతున్న మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ముద్దయ్య

కూడేరు: ఎండ తీవ్రత పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీరు అధికంగా తాగాలని, లేదంటే డీహైడ్రేషన్‌కు గురి కావాల్సి వస్తుందని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ ముద్దయ్య సూచించారు. మంగళవారం కూడేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు నూర్ బాషా, శ్రీధర్ మూర్తి, సునీర్ బాషా, రవీంద్ర, ల్యాబ్ టెక్నీషియన్లు జాఫర్, వేణుగోపాల్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా మెట్టు విశ్వ జన్మదిన వేడుకలు



తనయుడికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథరెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మెట్టు నివాసానికి రాయదుర్గం అర్బన్, నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు వచ్చి విశ్వనాథరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. భారీ కేక్ కట్ చేయించారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరికలు



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ నేతలు

కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం టీడీపీకి భారీగా ఎదురుదెబ్బ తగులుతోంది. టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరారు. పార్టీ నేతలు తిప్పేస్వామి, ఉమామహేశ్వర నాయుడు సమక్షంలో టీడీపీ నుంచి పలు కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. మంగళవారం ఉమా క్యాంపు కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని దొడగట్టలో 10 కుటుంబాలు, శెట్టూరు మండలం అయ్యగార్లపల్లిలో 6 కుటుంబాలు, కంబదూరు మండలం మంద,కుర్లపల్లిలో 14 కుటుంబాలు, అండేపల్లిలో 5 కుటుంబాలు, మేళ్ల కుంటలో ఒక కుటుంబం, కళ్యాణదుర్గం మండలం ముద్దినాయనపల్లిలో 8 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపాల్ వైస్ చైర్మన్ జయం ఫణి,కౌన్సిలర్ అర్చన,కో ఆప్షన్ సభ్యుడు అప్జల్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, దొడ్డగట్ట నారాయణ, సత్తి,సూరి, మల్లికార్జున, గోవిందురాజులు, రామాంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో రేషన్ డీలర్



పయ్యావుల విజయసింహతో కలిసి ప్రచారం చేస్తున్న డీలర్ రామ్మోహన్ (వృత్తంలో ఉన్న వ్యక్తి)

వజ్రకరూరు: పందికుంటలో రేషన్ డీలర్ రామ్మోహన్ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి టీడీపీ తరపున ఇటీవల ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నాడు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు పయ్యావుల విజయ్‌సింహ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో రేషన్ డీలర్ పాల్గొన్నాడు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన డీలర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కణేకల్లులో ఇఫ్తార్ విందు



ముస్లింలకు వడ్డిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: కణేకల్లులో మంగళవారం జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, ఆయన కుమారుడు విశ్వనాథరెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఎంపీటీసీ వన్నూరుషా, మైనార్టీ నాయకులు టీఎస్ఎస్ రౌఫ్, అన్వర్‌సాధత్, అజ్మతుల్లా, చిన్నసర్వస్, సలీం, అల్లాబకాష్, జీలాన్, వైఎస్సార్‌సీపీ నేతలు గౌని ఉపేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యు లు పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ కేశవరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి,నాయకులు కోళకుర్తి జయరామిరెడ్డి, ఆర్కేబద్రీ, ఆది సద్దురు చంద్రశేఖర్‌రెడ్డి, గొల్ల రామకృష్ణారెడ్డి, హళ్లి నాగరాజు, హనుమంతరావు పాల్గొన్నారు.

సమంజసం కాదు



సంక్షేమ పథకాలు అందించే విషయంలో మూల స్తంభంగా నిలిచిన వలంటీర్ వ్యవస్థ చిరకాలంగా ఉండాలి. దాన్ని అడ్డుకోవడం సమంజసం కాదు. వారులేని లోటు ఈనెల పింఛన్ పంపిణీలో స్పష్టంగా కనిపిస్తోంది. పింఛన్ సొమ్ము తెచ్చుకునేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది.

– ఏ విజయలక్ష్మి, రాయదుర్గం

నాకు పింఛన్ ఎవరిస్తారబ్బా



నా పేరు బసమ్మ, కలుగోడు గ్రామం. గుమ్మఘట్ట మండలం. నాకు 30 ఏళ్ల నుంచి కళ్లు కనిపించవు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత ఇంటివద్ద తెల్లారకముందే వలంటీర్లు వచ్చి పింఛన్ నగదు అందజేసేవారు. ఇప్పుడు పింఛన్ కోసం సచివాలయం వద్దకు పోవాల్సి వస్తోంది. కళ్లు పూర్తిగా కనిపించకపోవడంతో నేను ఎలా వెళ్లాలి?..నాలాంటి వారిని ఎవరు తోడుగా వచ్చి పిల్చుకుపోతారు? వలంటీర్ల సేవలను అడ్డుకోవడం దుర్మార్గం.

జగనే సీఎం కావాలి



నాపేరు నేత్రపల్లి బొజ్జప్ప. మాది బ్రహ్మసముద్రం మండలం ముప్పలకుంట గ్రామం. నా వయసు 79 ఏళ్లు. నాకు ప్రతి నెలా ఇంటి వద్దనే ఒకటో తేదీనే వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. చంద్రబాబు చేసిన పనికి మాలాంటి ముసలోళ్లు కూడా సచివాలయం వద్దకు పోవాల్సి వచ్చింది. ఈ వయసులో మాలాంటి వాళ్లు నడవలేని స్థితిలో అంతదూరం పోయి పింఛన్ తెచ్చుకోగలమా..?మాలాంటి వాళ్ల కష్టాలు చంద్రబాబుకు పట్టవు. మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలని భగవంతుణ్ని వేడుకుంటున్నా.

పింఛనే ఆధారం



పింఛన్ డబ్బుతోనే నెట్టుకొస్తున్నాం. ప్రతి నెలా ప్రభుత్వ వేతనం పొందే వారికైనా ఆలస్యమయ్యేదోగానీ.. మాకు మాత్రం ఠంఛన్‌గా పింఛన్ సొమ్ము అందేది. వలంటీర్ తలుపు తట్టి డబ్బు ఇచ్చి వెళ్లేవారు. ఇలాంటి విధానాన్ని అడ్డుకోవడం సరైంది కాదు.

– వై సిద్దమ్మ, రాయదుర్గం

అవ్వాతాతలపై అక్కసెందుకు బాబూ?

- రాజకీయ కుట్రకు పండుటాకుల బలి
- ఆవేదన వ్యక్తం చేస్తున్న పింఛనుదారులు

రాయదుర్గం/కళ్యాణదుర్గం/ఉరవకొండ: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రాజకీయ కుట్రతో పండుటాకులు కూడా బలి అయ్యారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకొచ్చిన తర్వాత వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి ఇళ్ల ముంగిటే ప్రతి నెలా ఠంచనుగా పింఛన్ సొమ్ము అందిస్తూ వచ్చారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న మంచిని చూసి ఓర్వలేక చంద్రబాబు ఆది నుంచి అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తన సామాజిక వర్గానికి చెందిన నిమ్మగడ్డను అస్త్రంగా వాడుకొని ఎన్నికల కమిషన్‌కు వలంటీర్ వ్యవస్థపై ఫిర్యాదు చేయించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకూ ఈ వ్యవస్థను పక్కన పెట్టారు. దీంతో పాత విధానంతోనే పింఛన్లు పంపిణీ చేయాల్సి వచ్చింది. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, మంచానికే పరిమితమైన పింఛన్‌దారులు చంద్రబాబు అక్కసుపై దుమ్మెత్తిపోస్తున్నారు.

చంద్రబాబుకు ఉసురు తప్పదు



ఈచిత్రంలో కన్నీటి పర్యవంతమవుతున్న వృద్ధురాలి పేరు షేక్ రహమత్. ఈమెకు చూపు మందగించింది. మనుమడితో కలిసి జీవిస్తోంది. నెల నెలా ఒకటోతేదీనే ఉదయమే పింఛన్ ఇంటికొచ్చి పింఛన్ ఇచ్చేవాళ్లు. ఎంతసేపటికీ వలంటీరు పింఛన్ ఇచ్చేకి రాకపోవడంతో పొరుగింటి వాళ్లతో ఆరాతీసింది. అసలు విషయం తెలియగానే కన్నీరు పెట్టుకుంది. పింఛన్‌కోసం పాత అవస్థలే వచ్చాయా అని బాధపడుతోంది. – షేక్ రహిమత్, లక్ష్మీనృసింహస్వామి కాలనీ, ఉరవకొండ



పింఛన్ల పంపిణీని అడ్డుకోవడం బాధాకరం



ఇంటివద్దకే వచ్చి వలంటీర్లు పంపిణీ చేసే విధానాన్ని అడ్డుకోవడం సరైంది కాదు. చాలా మంది బాధపడుతున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన సెలవు రోజైనా సరే ఠంఛనుగా పింఛన్ అందేది. ఈ సొమ్ము మందులు, ఆరోగ్య అవసరాలకు ఎంతో ఉపయోగపడేది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి అడ్డుకోవడం సరికాదు.

– జీర్ల లింగేశ్వరప్ప, రాయదుర్గం పట్టణం

మాపై కసెందుకు బాబూ?



మేము కష్టం లేకుండా పింఛన్ తీసుకోవడం చంద్రబాబుకు ఇష్టం లేదు. అందుకే మాపై కసిగా ఉన్నాడు. వలంటీర్లు పింఛన్లు ఇవ్వకుండా అడ్డుకున్నాడు. మాకు ఏ కష్టం లేకుండా వలంటీర్లు ఇంటి ఇద్దకే వచ్చి పింఛన్లు ఇచ్చేవారు. మేము ఎక్కడికి వెళ్లకుండా పింఛన్లు తీసుకునేవాళ్లం. మాలాంటి ముసళ్లోళ్ల కష్టాలు పడాలని అనుకున్న చంద్రబాబుకు ఇది మంచి పద్ధతి కాదు. చంద్రబాబు నీచ బుద్ధితో మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. జగన్ మంచి చేస్తే, చంద్రబాబు చెడు చేస్తున్నాడు.

– మహబూబ్ సాబ్, కణేకల్లు

ఆ కష్టాలు మళ్లీ వద్దు



గతంలో పింఛన్ తీసుకోవాలంటే నానా ఇబ్బందులు పడేవాళ్లం. కార్యాలయాల వద్ద పడిగాపులు కాసే పరిస్థితి ఉండేది. చాలా మంది బీపీ, షుగర్, ఇతర అనారోగ్యంతో బాధపడేవారు పంపిణీ కేంద్రాల వద్ద సొమ్ముసిల్లి పడిపోయేవారం. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ఆ కష్టాలు తీరాయి. వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ డబ్బులు అందిస్తున్నారు. చంద్రబాబు దురాలోచన మంచికాదు. – సీ మమత, రాయదుర్గం పట్టణం

మళ్లీ జగనే సీఎం



వలంటీర్లను తొలగించి మాకు పింఛన్ అందకుండా కుట్రలు చేసినా మరోసారి సీఎం అయ్యేది జగనే. వృద్ధులు, దివ్యాంగులు, నడవలేని వారిని, మంచాన పడిన వారికి కష్టాలు తెచ్చిన చంద్రబాబు లాంటి వారికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్తాం. పింఛన్‌ల కోసం రెండు నెలలు పడిగాపులు కాచినా పర్వాలేదు. మరోసారి జగన్ ప్రభుత్వం ఏర్పాటు కావాలి. – పెరవల్లి పీర్‌సాబ్, పింఛన్‌దారు, ఉరవకొండ

వలంటీర్లతోనే పంపిణీ చేయించాలి



మా ఇంట్లో వ్యక్తిగా వలంటీర్లు ప్రతి నెలా ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందించేవాళ్లు. వారు చేస్తున్న సేవలను గుర్తించకుండా టీడీపీ, జనసేన పార్టీలు ఇలా వ్యవహరించడం దుర్మార్గం. గతంలో పింఛన్ కోసం పడిగాపులు పడినట్లుగానే మళ్లీ ఆఫీసులు చుట్టూ తిరగాల్సి వచ్చింది. పాత రోజులు మళ్లీ వచ్చాయి. జగనే సీఎం కావాలి.

– ముంతాజ్‌బేగం, లక్ష్మీనృసింహస్వామి కాలనీ, ఉరవకొండ

సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం

- శెట్టూరు ప్రచారంలో ఎంపీ తలారి రంగయ్య

శెట్టూరు: వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ప్రజా సంక్షేమం జరుగుతుందని, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రం శెట్టూరులోని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉమామహేశ్వర నాయుడుతో కలిసి ప్రజలను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా తలారి రంగయ్య, ఎంపీ మాలగుండ్ల శంకరనారాయణకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇప్పటి వరకు ఇంటింటికీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు.

ప్రజలకు మేలు జరిగితే చంద్రబాబుకు గిట్టదు..

ప్రజలకు మంచి జరిగితే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు జీర్ణించుకోలేడని, అందువల్లే వలంటీర్లపై ప్రభుత్వ పథకాలపైనా, సచివాలయ వ్యవస్థపై కోర్టుకు వెళ్తూ ప్రజలకు జరిగే మేలును అడ్డుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మెన్ తిమ్మరాజమ్మ, జెడ్పీటీసీ మంజునాథ, మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, కన్వీనర్, జేసీఎస్ కన్వీనర్ శివన్న యాదవ్, తిమ్మరాజు, వైస్ ఎంపీపీలు చెవుల కిష్టప్ప, ముత్యాలు, నాయకులు హరినాథరెడ్డి, రామకృష్ణ, బొమ్మజ్జి రమేష్, తిప్పేస్వామి, ఎమ్మెస్ రాయుడు, వీరాంజనేయులు, సుధాకర్, రామాంజనేయులు, వీరభద్రప్ప, గోపి, టైలర్ వన్నూరుస్వామి, రఫీ, హసీమ్, రంగనాథ శెట్టి, ఆదిశేషు మాజీ, ఎంపీపీ రామభీమప్ప, సింగిల్ విండో అధ్యక్షులు ఎర్రిస్వామి, నాయకులు గొల్ల సూరి, కౌన్సిలర్లు, 16 మంది గ్రామాల సర్పంచ్‌లు, 12 మంది ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో ఎంపీ రంగయ్య



శెట్టూరులో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న అభ్యర్థి తలారి రంగయ్య

జగనన్నతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

కళ్యాణదుర్గం రూరల్: జగనన్నతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ మారుతమ్మ, రాష్ట్ర నాయకులు తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని హులికల్లు గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, హులికల్లు ఎంపీటీసీ హనుమంతురెడ్డి, పాలవాయి సర్పంచ్ గోపాల్, నాయకులు మల్లి, రామాంజనేయులు, బుదప్ప, దొణస్వామి, గోళసూరి, చిత్తయ్య, తిమ్మరాజు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ముద్దినాయన పల్లి, ఈస్ట్ కోడిపల్లి గామాలకు చెందిన తలారి శ్రీనివాసులు, కావలి లక్ష్మన్న, హరిజన తిప్పన్న, రాజప్ప, సురేష్, కొల్లాపురప్ప, వెంకటేశులు, ఆక్కులప్ప, ముత్యాలప్ప, వన్నూరప్ప, నారాయణ. కళ్యాణదుర్గం మున్సిపాలిటిలోని దొడగట్టకు చెందిన భూతప్ప, నాగేంద్ర, ఈశ్వర్, లక్ష్మీనారాయణ, వన్నూరస్వామి, కుమార్, ఈశ్వరప్ప, తిమ్మారాజు,తిమ్మన్న, మలేష్, నాగేంద్ర, వన్నూరుస్వామి తదితరులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేద్దామని వైఎస్సార్‌సీపీ నేత, మండలంలోని అంకంపల్లి గ్రామానికి చెందిన మాదినేని ఉమామహేశ్వరనాయుడు పేర్కొన్నారు. మంగళవారం కళ్యాణదుర్గంలోని ఉమామహేశ్వరనాయుడును బెళుగుప్ప మండల వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు సన్మానించారు. ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, ఉప కన్వీనర్లు దేవనాథ్‌రెడ్డి, అశోక్, సర్పంచ్‌లు నక్కలపల్లి రామిరెడ్డి, రమనేపల్లి రమేష్, గుండ్లపల్లి పురుషోత్తం, ఎంపీటీసీ ప్రసాద్, సీనియర్ నాయకులు దుద్దేకుంట సూర్యనారాయణ, హనుమంతురాయుడు, వీరాంజనేయులు, అంగడి ఎర్రిస్వామి, నరిగన్న, అనిల్, రామాంజనేయులు, నరసింహులు, చిన్న మస్తాన్, సుంకానాయక్, లక్ష్మానాయక్, శ్రీనివాస నాయక్, రాముానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉమామహేశ్వరనాయుడును సన్మానిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

సంక్షేమ పాలనను స్వాగతించండి

- ఎన్నికల ప్రచారంలో మెట్టు గోవిందరెడ్డి



సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న మెట్టు

రాయదుర్గం: అన్ని వర్గాలకూ పారదర్శకంగా అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన వైఎస్సార్‌సీపీని త్వరలో జరగబోవు ఎన్నికల్లో స్వాగతించి, మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 23వ వార్డులో పార్టీ ఇన్‌చార్జ్ నాయకుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ అరవ శివప్పతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. గడప గడపకూ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు.

మంచి చేసి ఉంటేనే ఓటేయండి..

మంచి చేసి ఉంటేనే ఓటేయండి అని అడిగే దమ్మున్న నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మెట్టు అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన మేలేమిటో చెప్పలేక పొత్తులతో ప్రజల ముందుకు వస్తున్న చంద్రబాబుకు మళ్లీ ఘోర ఓటమి తప్పదని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించిన జగనన్నకు ప్రజలు మళ్లీ అధికారం కట్టబెడతారన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నాయకులు వరకూటి హంపారెడ్డి, పొరాళ్ల శివా, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, శ్రీలక్ష్మి, పొరాళ్ల గోవిందరాజులు, పైతోట సంజీవ, షబ్బీర్, బనాపురం మంజు, డిష్ గోవిందు, ప్రతాప్, బండి అజయ్, వార్డు ఇన్‌చార్జ్‌లు కొలిమి ఆనంద్, రఘురామ్, నరసింహులు, పైతోట రఘు, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సరిహద్దు చెక్ పోస్టుల తనిఖీ

బ్రహ్మసముద్రం: మండలంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఎరడికెర , పోలేపల్లి చెక్ పోస్టులను కళ్యాణదుర్గం రూరల్ సీఐ నాగరాజు మంగళవారం తనిఖీ చేశారు.

ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య

కూడేరు: మండలంలోని కడదరకుంటకు చెందిన రైతు సంగప్ప (32) అప్పుల బాధతో ఉరి వేసుకొని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

గడ్డివాములు దగ్ధం

కుందుర్పి: మండంలోని కదరంపల్లి గ్రామంలో రైతులు నారాయణ రెడ్డి, మల్లప్పకు చెందిన గడ్డివాములకు మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. రూ. 80 వేలు నష్టపోయినట్లు బాధితులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని మోడల్ స్కూల్ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని విశ్వనాథ్, లాలుసాం అనే ఇద్దరికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని సీహెచ్‌సీకి తరలించారు.

నాటుసారా తయారీ స్థావరంపై దాడి

కంబదూరు: కంబదూరు చెరువులోని నాటుసారా తయారీ స్థావరంపై ఏఎస్‌ఐ ఓబులేసు సిబ్బందితో కలిసి మంగళవారం దాడి చేశారు. అక్కడ ఉన్న 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, పది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో కానిస్టేబుల్ ఆంజనేయులు, హరీష్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని నుసి కొట్టాల తండా సమీపంలో బానోత్ వెంకటేశులు నాటుసారా విక్రయిస్తుండగా రూరల్ పోలీసులు పట్టుకున్నారు. అతని నుంచి 15 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

12 మంది వలంటీర్లు రాజీనామా



రాజీనామా లేఖలు అందిస్తున్న వలంటీర్లు

బెళుగుప్ప: దుద్దేకుంట గ్రామ సచివాలయ పరిధిలో పనిచేసే 12 మంది వలంటీర్లు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వలంటీర్లు మారుతి, శివకుమార్, జయరాములు, హనుమంతురాయుడు, అమ్రేష్, పి.శివ, మారెప్ప, మహాలక్ష్మి, మౌనిక, సోనియా, నాగరాజు, మారుతి రాజీనామాలేఖలను పంచాయితీ కార్యదర్శి జగదీష్‌కు సచివాలయంలో అందించారు.

శెట్టూరు: లక్ష్మంపల్లి సచివాయలంలో పనిచేసే వలంటీర్ వడ్డే రాజ్‌కుమార్ రాజీ నామా చేశాడు. రాజీనామ లేఖను ఎంపీడీఓ నరసింహమూర్తికి అందించాడు. తాను కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య తరపున ప్రచారంలో పాల్గొంటానని చెప్పాడు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

కుందుర్పి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారులు మంగళవారం తనిఖీ చేశారు. జిల్లా మలేరియా అధికారి ఓబులు, జిల్లా ఉప మలేరియా అధికారి సత్యనారాయణ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సుజాత పీహెచ్‌సీని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు.

జగనన్న చేసిన మేలు మరవకండి



ఆమిద్యాలలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు శంకరనారాయణ, విశ్వేశ్వరరెడ్డి

- ఆమిద్యాల ఎన్నికల ప్రచారంలో విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ

ఉరవకొండ: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణలు పిలుపునిచ్చారు. మంగళవారం ఆమిద్యాల గ్రామంలో ఎన్నికల ప్రచార సభ పెద్ద ఎత్తున చేపట్టారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచార రథంపై రోడ్‌షో నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 99శాతం అమలు చేసి తన విశ్వసనీయతను చాటుకున్నారన్నారు. ఐదేళ్లలలో రూ.78 కోట్లతో ఆమిద్యాల గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. 351 మందికి ఇంటి స్థలాలు, 400 మంది పేదలకు ఇంటి పట్టాలు అందించామన్నారు. రైతు రుణమాఫీ ద్వారా రికార్డు స్థాయిలో రూ. 5.50 కోట్లు మాఫీ అయ్యాయన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, రాజేష్, సర్పంచ్ శ్రీరాములు, ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య, అగ్రిఅడ్వైజరీ బోర్డు అధ్యక్షుడు వెంకటేష్, ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు చంద్రమ్మ, తిప్పయ్య, పెన్నహోబిళం మాజీ చైర్మన్ అశోక్, నాయకులు ఉదయ్‌రెడ్డి, ఉండబండ ఎర్రిస్వామి, మల్లప్ప పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఇంటింటా విశ్వన్న ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రచారంలో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి స్థానిక శాంతిదామంలో ఎర్రితాత ఆలయంలో ప్రత్యేక పూజలనంతరం ప్రచారం చేస్తామని నాయకులు తెలిపారు.

30 ఏళ్లలో ఒక్క ప్రాజెక్టు అయినా తెచ్చావా?

- ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌పై విశ్వ ధ్వజం

ఉరవకొండ: ఉరవకొండలో తాగునీటి సమస్యపై మాట్లాడే అర్హత ఎమ్మెల్యే కేశవ్‌కు లేదని, ముప్పై ఏళ్లలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రజాపద్దుల కమిటీ చైర్మన్.. ఇలా ఎన్ని హోదాల్లో పనిచేసినా ఒక్క ప్రాజెక్టు అయినా తెచ్చావా కేశవ్.. అంటూ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. వైఎస్సార్ హయాంలో శ్రీరామరెడ్డి తాగునీటి ప్రాజెక్టు ప్రారంభమై జిల్లాలోని 8 నియోజకవర్గాలకు తాగునీరు అందించారన్నారు.

హంద్రీనీవాకు నీరు అందించాం..

పట్టణంలోనే 80 ఫిల్టర్ ట్యాంకులు ఏర్పాటు చేసి, రూ.43 కోట్లతో జేజేఎం పనులు ఆమోదం పొందేలా చేశామన్నారు. ఇప్పటికే ఫేస్–1, 2 కింద రూ. 13.68 కోట్ల పనులు జరిగాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో ప్రత్యేకంగా చర్చించి, ఉదిరిపికొండ నుంచి ఉరవకొండకు రూ.12 కోట్లతో ప్రత్యేక పైప్‌లైన్ నిర్మాణ పనులకు మంజూరు చేయించామన్నారు. ఈపనుల టెండర్లు పూర్తయినా కేశవ్ సామాజిక వర్గానికి చెందిన కాంట్రాక్టర్ పనులు చేయడానికి ముందుకు రాలేదన్నారు. కాంట్రాక్టర్ పనులు చేయకుండా కేశవ్ తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. ఈఏడాది రికార్డు స్థాయిలో హంద్రీనీవాకు నీటిని రైతులకు అందించామన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఉదిరిపికొండ పనులు వెంటనే చేపట్టి పట్టణానికి శాశ్వత తాగునీటి పరిష్కారం చూపుతామన్నారు.

వలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శం..

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉన్న వలంటీరు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేదలకు అందించే వలంటర్ల సేవలు నిలిచిపోయేలా చంద్రబాబు జేబు సంస్థ సిటిజన్ ఫర్ న్యూ డెమెక్రసీ సంస్థతో ఈసీకి ఫిర్యాదు చేయించారన్నారు. పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఉపసర్పంచ్ వన్నప్ప, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మండల పార్టీ సమన్వయకర్త ఓబన్న, మాజీ ఎంపీపీ చంద్రమ్మ పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

రాయదుర్గం (బొమ్మనహాళ్): బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లులో టీడీపీ నాయకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు మంగళవారం గ్రామానికి వచ్చారు. పార్టీ నాయకులు ఉంతకల్లు క్రాస్ నుంచి ఉంతకల్లు వరకు ఎలాంటి అనుమతి లేకుండా ద్విచక్ర వాహనాలు, కార్లతో భారీగా ర్యాలీ చేశారు. జెండాలు పట్టుకొని దారి పొడవును కేరింతలు కొట్టారు.

ఓట్ ఫ్రం హోం కార్యక్రమాన్ని అమలు చేయాలి

శెట్టూరు: వృద్ధులు, దివ్యాంగులకు ఓట్ ఫ్రం హోం కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని ఆర్డీఓ రాణీ సుస్మిత ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ, బీఎల్‌ఓలతో సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఎంఈఓ శ్రీధర్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : ఎంపీడీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలతోఆర్డీఓ రాణీ సుస్మిత మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ దాసానాయక్, ఎంఈఓలు ఓబుళపతి , కృష్ణానాయక్ , డీటీ కృష్ణ , ఆర్ఐ నాగిరెడ్డిపాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ రూమ్‌లను ఆర్డీఓ రాణీ సుస్మిత, డీఎస్పీ బి.శ్రీనివాసులుతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. సీఐ నాగరాజు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



శెట్టూరులో మాట్లాడుతున్న రాణీ సుస్మిత

కంబదూరు: ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రతి వాహనాన్నీ వదలకుండా తనిఖీ చేయాలని ఆర్డీఓ రాణీసుస్మిత ఆదేశించారు. మంగళవారం కంబదూరు బోర్డర్ చెక్‌పోస్టును ఆర్డీఓ తనిఖీ చేశారు.